Editor : Gaddam Nagaraju Goud

జాతీయ దినపత్రిక

# తరంగాలు

ప్రతి అక్షరం.... సామాన్యుడి హస్తం......

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

హైదరాబాద్ సంపుటి :2, సంచిక41 శనివారం 31 మే 2025 పేజీలు :8 వెల రూ :5

## అది ఫ్యామిలీ డ్రామా

కల్వకుంట్ల కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత సమస్య
ఈ వ్యవహారంతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదు
బీజేపీ నాయకులు ఎవరూ స్పందించవద్దు
సైన్యం విజయాలను రేవంత్ తక్కువ చేసి మాట్లాడటం దురదృష్టకరం
కాంగ్రెస్ జైహింద్ ర్యాలీ, సభల పేరుతో దేశ సైనికులను అవమానిస్తోంది
దేశమంతా గర్వపడే సైనిక చర్యలను ఒక పార్టీకి ఆపాదించడం ఎంతమాత్రం సరికాదు
కేంద్రమంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 30, తరంగాలు** అది కల్వకుంట్ల కుటుంబం ఆడుతున్న ఫ్యామిలీ డ్రామా అని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారంపై కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ మొత్తం వ్యవహారాన్ని కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత సమస్యగా అభివర్ణించారు. ఈ వ్యవహారంతో బీజేపీకి ఎలాంటి సం బంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కవిత చుట్టూ నెలకొన్న వివాదాలపై ఆయన వ్యాఖ్యానిస్తూ 'ఇది పూర్తిగా డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ మధ్య నడుస్తున్న సమస్య అని అన్నారు. వారి కుటుంబానికి సంబంధించిన వ్యవహారంలో, వాళ్లు ఆడుతున్న డ్రామాలో బీజేపీ భాగస్వామి కాదని, కాబోదని స్పష్టం చేశారు. ఈ అంశంపై బీజేపీ నాయకులు ఎవరూ స్పందించవద్దని కీలక సూచన చేశారు. తెలంగాణ

2

## రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ



**వరంగల్ ప్రతినిధి,30 మే,తరంగాలు:** రాష్ట్ర అభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తున్నామని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ ఉద్ఘటించారు. శుక్రవారం వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని 19 డివిజన్ వివేకానంద కాలనీ లో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులతో పాటు 41 వ డివిజన్ లో ఎస్ డి ఎఫ్ నిధులు రూ.34 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ శంకుస్థాపన నిర్వహించిన పనులతో పాటు ఇంకా శంకుస్థాపన నిర్వహించాల్సిన పనులు చాలా ఉన్నాయని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్లీ కొత్త రోడ్లు వేయడం జరుగుతుందని నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న మేయర్, జిల్లా కలెక్టర్,కమిషనర్ లు వెంటనే స్పందించి సహకారం అందిస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి రూ.10 కోట్ల ఎస్ డి ఎఫ్ ఫండ్ అందించారని

2

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**హైదరాబాద్,మే 30,తరంగాలు**:పాలకుర్తి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు, నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు

2



## ఆయిల్ పామ్ సాగు రైతుకు వరం

మంత్రి పొన్నం ప్రభాకర్

ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలి..
ఆయిల్ పామ్ రైతులకు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ అండగా ఉంటుంది..
తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి





**హుస్నాబాద్, మే 30,తరంగాలు:**ఆయిల్ పాం సాగు రైతుకు వరం అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ సమీపంలోని పోతారాం (ఎస్)శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆయిల్‌పామ్ పంట పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు ను చేసేందుకు కట్టుబడి ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా ఆయిల్ పాం సాగు కు ప్రభుత్వం పెద్ద ఎత్తున్న ప్రొత్సహిస్తుందని తెలిపారు.రైతు లు

2

## బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- పట్టణ మత పెద్దలతో శాంతి సంఘం సమావేశం
- సోషల్ మీడియాలో మత ఘర్షణలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు
- నిబంధనలకు విరుద్ధంగా పశువుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలే తప్ప, ఇతరులు ఎవరు అట్టి వాహనాలను ఆపరాదు.
- ఆపి చట్టాన్ని చేతుల్లో తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు.
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్గొండ ఆర్సి, మే 30,ద తరంగాలు:** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మత పెద్దలతో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, రాబోయే బక్రీద్ పండగ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత

2

## 18 నెలల కాంగ్రెస్ పాలనలో..... అన్ని వర్గాలకు అన్యాయం

- చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దు...
- కూరగాయలు అమ్మే వారి జీవితాలను కూల్చుతున్నారు
- కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోం
- కార్మికులకు అండగా ఉద్యమిస్తాం
- కాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ, పేదలపై ప్రతాపం చూపుతోంది
- చౌరస్తా చిరు వ్యాపారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి
- చౌరస్తాలోని వారి అడ్డాను పునరుద్ధరించాలి
- చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు గులాబీ జెండా వారికి అండగా ఉంటుంది
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**హన్మకొండ ప్రతినిధి, మే 30,తరంగాలు:** చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దని,చౌరస్తాలోని వారి అడ్డాను పునరుద్ధరించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.శుక్రవారం హనుమకొండ చౌరస్తా వద్ద ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించిన నేపథ్యంలో వారిని దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. ఈ సందర్భంగా బాధితులు వారితో మాట్లాడుతూ గత 15 ఏండ్లుగా చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారాలు, కూరగాయలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు.ఇటీవల పోలీస్, మున్సిపల్

2

# బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**

వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. లిఇప్పటి వరకు జిల్లాలో పీస్ కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని మతాల వారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు నడపడం అభినందనీయం అని అన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ఇతర జిల్లాలకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పోలీస్ శాఖ పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇతరులు ఎవరు అట్టి వాహనాలను ఆపరాదని, ఆపి చట్టాన్ని చేతుల్లో తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తే ప్రమాదం ఉంటుందని కాబట్టి వివిధ వర్గాల మత పెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు. ప్రధానంగా జిల్లాలో ఏ చిన్న సంఘటన జరిగినా ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం ద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ 24/7 నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహిక ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. త్వరలో మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ తదితర శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ శాంతి సంఘ సమావేశంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య ఎస్ఐ లు గోపాల్ రావు, శంకర్, జయకర్, వివిధ కులాల మత పెద్దలు హఫీస్ ఖాన్, గోలి మధుసూదన్ రెడ్డి, హాశం, అహ్మద్ కలీం, బండారు ప్రసాద్, క్రిస్టోఫర్, శౌరయ్య, ఎలిజల నరసింహ, కౌన్సిలర్లు సమద్, బషీర్, అమీర్, అభిమన్యు శ్రీను, బాబా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దు

**మొదటిపేజీ తరువాయి**



అధికారులు తమ పొట్టకొట్టారని,వ్యాపార సముదాయాలను కూల్చారని కన్నీటి పర్యంతం అయ్యారు.తమకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ప్రేమ లేదని , తమ జీవితాలను ఆగం చేసిందని వాపోయారు.పిండి రమేష్ అనే చిరు వ్యాపారి జీవితం ఆగం అయ్యిందని, జీవనోపాధి కోల్పోయామని ఆత్మహత్య చేసుకుని ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్నారని బాధిత కుటుంబం వినయ్ భాస్కర్ కి తెలిపారు.మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్ని వెళ్లదీస్తున్నామని, నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది.మరో మహిళ అప్పులు తెచ్చి చిన్న వ్యాపారం చేస్తుంటే... కూల్చివేతల కారణంగా అప్పుల పాలమయ్యామని ఆవేదన చెందారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ, పేదలపై ప్రతాపం చూపుతోందన్నారు.కూరగాయలు అమ్మే వారిని జీవితాలను కూల్చుతున్నారు.కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోమని హెచ్చరించారు.కార్మికులకు అండగా ఉద్యమిస్తామని అన్నారు.

చౌరస్తా చిరు వ్యాపారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారికి నష్ట పరిహారం అందించాలన్నారు.కొంత కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ మేయర్ కాజీపేట నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను ధ్వంసం చేస్తున్నారు.వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నారు.2014 చిరు వ్యాపారుల చట్టం ఉన్నా... చిరు వ్యాపారుల పొట్టకొడుతున్నారు.చట్టాలపై అవగాహన లేని ప్రభుత్వం పేదల బతుకులను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు.చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు గులాబీ జెండా వారికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు.అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ల బృందం బాధితులతో కలిసి మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్కరించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**మొదటిపేజీ తరువాయి**



భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయడం గర్వకారణంగా,ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. దింతో పేద,మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్,అంతర్జాతీయ స్థాయి విద్య అందనుందని అన్నారు. అదనంగా, వారు సీఎంకి ఈ నిర్ణయం ద్వారా పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యేకు, మరియు ఇంచార్జ్ కి స్థానికులు అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

గుర్తు చేసిన మంత్రి మరో 5 కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.వచ్చే నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగిస్థామని వెల్ఫేర్ ఆక్టివిటీస్ లో భాగంగా మహిళలకు, రైతులకు వేర్వేరుగా అనేక రకాల అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని,యువత కోసం రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకాన్ని తీసుకురావడం జరిగిందని,సన్న బియ్యం పథకాన్ని కూడా తీసుకురావడం జరిగిందని అన్నారు. అభివృద్ధి,విద్య, వైద్యం సంక్షేమాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ను ముందుకు తీసుకు వెళ్లడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రితో పాటుగా క్యాబినెట్ మంత్రులుగా ఉన్న తాము స్థానికంగా ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తూ ప్రజలకు అనుకూలంగా పనులు జరిగే విధంగా సహకరిస్తున్నారని జూన్ 6వ తేదీన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా రాబోతున్నాయని అనంతరం ఆ కార్యక్రమాన్ని నిర్విరామ గా కొనసాగించడం జరుగుతుందని,ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,బల్దియా ఇన్చార్జ్ ఎస్ఇ శ్రీనివాస్,తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# సైన్యం విజయాలను రేవంత్ తక్కువ చేసి మాట్లాడటం దురదృష్టకరం

**మొదటిపేజీ తరువాయి** ప్రజానీకానికి సైతం ఈ వివాదంతో ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారంపై కూడా ఆయన తీవ్రంగా మండిపడ్డారు. అసలు ఎవరు ఎవరితో చర్చలు జరిపారో బహిరంగంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి నిరాధార ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.

**సైన్యం విజయాలను రేవంత్ తక్కువ చేసి మాట్లాడటం దురదృష్టకరం**



భారత సైన్యం సాధించిన విజయాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని కిషన్ రెడ్డి అన్నారు.

కాంగ్రెస్ జైహింద్ ర్యాలీ, సభల పేరుతో దేశ సైనికులను అవమానిస్తోందని మండిపడ్డారు. దేశమంతా గర్వపడే సైనిక చర్యలను ఒక పార్టీకి ఆపాదించడం ఎంతమాత్రం సరికాదని హితవు పలికారు. సైన్యం సాధించిన విజయాలను దేశ ప్రజలందరూ పండుగలా జరుపుకుంటుంటే, రేవంత్ రెడ్డికి మాత్రం అవి బీజేపీ కార్యక్రమాలుగా కనిపించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. 'మన ఎంపీలు పార్టీలకు అతీతంగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారని, 'ఆపరేషన్ సిందూర్' వంటివి ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో వివరిస్తున్నారని అన్నారు. పీఓకేను పాకిస్థాన్‌కు అప్పగించింది ఎవరని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ వైఖరి వల్లే పీఓకే అంశం ఇప్పటికీ రావణకాష్టంలా రగులుతూనే ఉందని ఆయన ఆరోపించారు

# ఆయిల్ పామ్ సాగు రైతుకు వరం

**మొదటిపేజీ తరువాయి** ఆర్థికంగా బలోపేతం కావాలంటే ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రైతులకు సూచించారు.ఈ అవగాహన సధస్సుకు పెద్ద ఎత్తున్న రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి,ఆయిల్ ఫెడ్ ఇ.డి. ప్రశాంత్ కుమార్,జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి,ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రవీణ్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**తరంగాలు**

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**


## విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషి

**యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు**

**వరంగల్ ప్రతినిధి, మే 30,తరంగాలు** :వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడానికి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కృషి చేశారని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు అన్నారు.శుక్రవారం వర్ధన్నపేట మండలం కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో కూడిన స్కూళ్లను మన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గ అభివృద్ధి,విద్యారంగ అభివృద్ధి పట్ల పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్ స్టాండర్స్ తో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేద,బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించాలని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు శాసనసభ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది అందులో భాగంగానే రాష్ట్రంలో 58 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మంజూరు కాగా అందులో భాగంగానే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవతో వర్ధన్నపేట నియోజకవర్గానికి కూడా రూపాయలు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం జరిగిందని తెలిపారు. వర్ధన్నపేటనియోజకవర్గాని కి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మరియు అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ విద్యా రంగంలోనే కాదు దేశంలో కూడా ఎక్కడ లేవని తెలిపారు.



# నకిలీ విత్తనాలను అరికట్టాలి

## రైతులకు యాసంగి బోనస్ వెంటనే వేయాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



**జఫర్గడ్ ప్రతినిధి,మే 30,(తరంగాలు):** నకిలీ విత్తనాలు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు యాసింగి వరి ధాన్యం బోనస్ వెంటనే వేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షు లు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని కోనూరు గ్రామంలో రైతు సంఘం గ్రామ కార్యదర్శి సాగ శీను అధ్యక్షతన సమావేశం జరిగినది. సోమయ్య మాట్లాడుతూ నకిలీ విత్తనాలు కొచ్చే ప్రమాదం ఉంది, రైతులు నష్టపోయే ఆస్కారం ఉంది. అధికారులు అప్రమత్తమై నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. యాసింగిలో రైతులు పండించిన వరి ధాన్యానికి బోనస్ ఇంతవరకు వేయలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని బోనస్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది, నకిలీ విత్తనాలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించాడు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నక్కితిని విత్తనాలు, కొనకుండా రైతులు జాగ్రత్త పడాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సాగ శ్రీను, సోడం నాగరాజు, అబ్రబోయిన మైను, అనుమాల నాగేష్, చిక్కొండ భరత్, అను మాల అమ్మాయి, శాగా యాదగిరి, తోట శివ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను కలిసిన ప్రజా సంఘాల నాయకులు



**నర్సింహులపేట, మే 30,తరంగాలు:** నర్సింహుల పేట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రమేష్ బాబు ను శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందూరి సురేష్, మందుల యాకుబ్, డప్పు కాటి వెంకన్న , మంచాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్



**దంతాలపల్లి మే 30(తరంగాలు):** దంతాలపల్లి మండలానికి చెందిన విద్యా మందిర్ చైర్మన్ కుడుముల శంభారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి, సుప్రియ రెడ్డి వివాహ్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రాము, సంపేట సురేష్ , లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సై మురళీధర్ రాజ్



**కేసముద్రం, మే. 30,(తరంగాలు):**
కేసముద్రం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపును ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ ను మరియు విత్తన ప్యాకెట్లను, పెస్టిసైడ్ మందులను ఎస్సై మురళీధర్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విత్తనాలను అధిక ధరలకు అమ్మకూడదని నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.వారి వెంట కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,పలు దుకాణంలో ఉన్నటువంటి వివిధ రకాల కంపెనీ విత్తనాలు, స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు,ఇన్వైసులు లైసెన్సులు, స్టార్ బోర్డు, గోదామును తనిఖీ చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి వెంకన్న మాట్లాడుతూ డీలర్లు విత్తన చట్టం 1966 ప్రకారం వారి యొక్క క్రయవిక్రయాలు జరుపుకోవాలని, ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని వారు సూచించారు.రైతులకు కనిపించే విధంగా,లైసెన్సులు,స్టాక్ బోర్డు, మైంటైన్ చేయాలని వారు సూచించారు.ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే,విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# షీ టీమ్స్,డ్రగ్స్,సైబర్ నేరాల పై అవగాహన






**మహబూబాబాద్, మే. 30, (తరంగాలు):** ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్,ఆదేశాల మేరకు షీ టీం మహిళా ఎస్సై సునంద, మరియు సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ సంయుక్తంగా ఏకశిల ఏంజెల్స్ స్కూల్ మహబూబాబాద్ నందు నిర్వహించుచున్నటువంటి గవర్నమెంట్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం భాగంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలనీ,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు,బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు అన్నారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని,అలగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్,అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు.ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని,తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత మరియు విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యతను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ నులి అతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్లకు దూరంగా ఉండాలన్నారు.పుట్టినతేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు.టి సేఫ్ యాప్ గురించి మరియు దాని యొక్క పనితీరు గురించి దాన్ని ఒంటరిగా ప్రయాణించే మహిళలు లేదా విద్యార్థినీ విద్యార్థులు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి వివరించారు. ఫోక్సో చట్టం గురించి మరియు మానవ అక్రమ రవాణా గురించి బాల్యవివాహాలు గురించి రోడ్డు భద్రతా నియమాల గురించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి,రమేష్ పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు



**నర్సింహులపేట, మే 30 తరంగాలు:** మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఇందిరమ్మ ఇళ్ల హామీ పత్రాలు చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి 419 ఇండ్లు మంజూరు కాగా 142 మొదటి విడత పత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సమావేశాన్నీ ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు వడ్డీలేని రుణాలు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల కోసమే రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు పడుతుందని వారు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన ఇసుక పాలసీ తేనున్నట్లు వారి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారికి రెండో విడతలు మూడు నెలల్లో మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య,ఏవో వినయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్, మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, వెంకన్న గౌడ్, గుండాల బిక్షం, కడుదుల రామకృష్ణ,శేరి రామకృష్ణ, ఉప్పలయ్య మల్లయ్య అశోక్ రెడ్డి, చల్ల మధుకర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసరావు,అల్వాల శ్రీనివాస్, అనిల్ కుమార్ యాదవ్, దోమల యాదగిరి, దేవీలాల్,



ముఖేష్,ఉపేందర్ గౌడ్, అనిల్,యాకయ్య, వెంకన్న, వీరన్న నాయక్, నీలం వెంకన్న, ప్రశాంత్, కొంపెల్లి యాకయ్య, మున్వర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం




**,కేసముద్రం,మే.30,(తరంగాలు):** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీ సెంటర్లో సిఐటియు 55 ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకుని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ, మే 30 1970లో సిఐటియు ఆవిర్భావ%శీ% నుండి నేటి వరకు ప్రజల, కార్మికుల,రైతుల సబ్బండ వర్గాల పక్షాన నిలబడి నిరంతరం వారి హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉందని అన్నారు. దేశంలో పాలకులు కార్మిక వర్గాలకు, ప్రజలకు, రైతులకు నష్టం చేకూర్చే నల్ల చట్టాలను అమలు చేయడానికి పూనుకున్నారని వాటిని రద్దు చేసే వరకు పోరాటాలు నిర్వహించేందుకు కార్మికులు, రైతులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ మంగీలాల్ బిర్రు కనక లక్ష్మి సుంచు కొమురయ్య సుంచు శ్రావణ్ ,జాటోత్ శ్రీను, బి. వీరు నాయక్,తోడేటి సుగుణ, మోరపాక సత్తమ్మ, తేళ్ల సుజాత, దుర్గం వెంకటమ్మ, విజయ్,తదితరులు పాల్గొన్నారు.



# నర్సింహులపేట తహసిల్దార్‌కి ఘన సన్మానం

**నర్సింహుల పేట మే 30 తరంగాలు:**

నర్సింహులపేట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రమేష్ బాబు ను టిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపంగు వీరన్న,గ్రామపార్టీ అధ్యక్షులు కొండబాత్తిని జగదీశ్వర్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ సురేష్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అడ్వకేట్ తలారి గౌస్ కట్ల నర్సయ్య కట్ల నగేష్ అంబారీష తదితరులు పాల్గొన్నారు

# మానవ సేవే మాధవ సేవ

- నర్సింగ్ ఉద్యోగం అనేది ఒక ప్రాధాన్యత ఒక ప్రాముఖ్యం....
- మీ సేవ అనేది డబ్బులతో వెల కట్టేది కాదు..
- ప్రతి ఒక్కరూ మిమ్మలని గుర్తుకుపెట్టుకొనేలా మీరు పని చేయాలి..
- మహిళా సాధికారత కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తానన్నారు..
- మహిళ అభివృద్ధి సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారు తమ
- సోషల్ మీడియా ఖాతాలో మీ శిక్షణ వివరాలను,అనుభవాలను పంచుకోవాలన్నారు...
- మహిళల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొని వచ్చింది
- మహిళల కోసమే ఒక తల్లి లాగా మహిళ అభివృద్ధి సహకార సంస్థ పని చేస్తుందన్నారు.
- మహిళ అభివృద్ధి సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి క్యాప్ సర్టిఫికెట్లు అందజేయడం నాకు సంతోషంగా ఉంది...
- మీరు మీ సర్టిఫికెట్ తో ఒక సెల్ఫీ తీసుకొని మొబైల్ లో థాంక్స్ టు రేవంతన్న అని స్టేటస్ పెట్టుకోవాలని శిక్షణ పొందిన వారికి పిలుపునిచ్చా
- వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ...









**వరంగల్ ప్రతినిధి, మే 30,తరంగాలు:** మానవ సేవే మాధవ సేవ అనే విధంగా నర్సింగ్ విద్య పూర్తి చేసుకొని రేపు ఆసుపత్రిలో పనిచేసే అప్పుడు చిరునవ్వుతో రోగులను ఆహ్వానించి రోగాన్ని నయం చేసేందుకు కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.దుర్గాభాయి మహిళ శిశు వికాస కేంద్రం మడికొండ, ఉమ్మడి వరంగల్ జిల్లా నందు నర్సింగ్ విద్యార్థుల క్యాపింగ్ ఉత్సవము మరియు నర్సింగ్ శిక్షణ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన వారికి మెమో అందజేసే కార్యక్రమానికి రాష్ట్ర మహిళ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి తో కలిసి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మెమోలు అందజేశారు.ముందుగా ఎమ్మెల్యే నాగరాజు కు మహిళ శిశు సంక్షేమ జిల్లా అధికారి జయశ్రీ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణులైన ముగ్గురు విద్యార్థులను శాలువాతో సత్కరించి జిల్లా స్థాయి లో ఉత్తీర్ణులైన వారిని ఎమ్మెల్యే అభినందించారు.బ్యూటీషన్ కోర్స్ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను ఎమ్మెల్యే నాగరాజు, కార్పొరేషన్ చైర్మన్ బండ్లు శోభా రాణి అందజేశారు.అదేవిధంగా చైర్మన్ ను, జిల్లా అధికారి, ఎం.డిని ఆర్ జె డి ని ప్రెస్ మిత్రులను పోలీస్ అధికారుల్ని ఎమ్మెల్యే సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులకు, బ్యూటీషన్ కోర్స్ పూర్తి చేస్తున్న వారికి మెమో లు అందజేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ప్రసాదించే చేతులకు చేసే చేతులు మిన్న అన్న ఆలోచనతో పని చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు.. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ కొత్తలోనే 7 వేల నర్సింగ్ ఉద్యోగాలు పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి గారు నియామక పత్రం అందజేశారన్నారు. మీరు కూడా ఇక ఉన్నత స్థాయికి వెళ్లాలని నేను కోరుకుంటున్నాను అన్నారు. అలాగే మహిళా ప్రాంగణంలో ఉన్న రోడ్ల సమస్యను ఏమైనా సమస్యలు ఉంటే అన్నిటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అలాగే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన కొత్తలో చెప్పాను నా నియోజకవర్గానికి విద్యా, వైద్యం రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని చెప్పానన్నారు.అందులో భాగంగానే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చదివే గురుకుల విద్యాలయాలలో వసతుల కోసం నాణ్యమైన పౌష్టికాహారం అదేవిధంగా విద్యార్థుల కోసం సుమారు 50 వేల రూపాయలు క్రీడా వస్తువులను పంపిణీ చేశానన్నారు.నేను ఒక రోటరీ క్లబ్ మెంబర్ విద్యార్థుల కోసం 15 లక్షల రూపాయల బంక్ బెడ్లను పర్వతగిరి, ఐనవోలు మండలాల కస్తూరి బాలికల పాఠశాలకు అందించానన్నారు. ఇలా ఒక్కొక్కటిగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం నా పిడిఎఫ్ నిధుల నుంచి సుమారు 2 కోట్ల రూపాయలతో కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మీరు కుటుంబాలకు దూరంగా ఉండి శిక్షణ పూర్తి చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి థాంక్స్ టు రేవంత్ అన్న అని సెల్ఫ్ మీ మొబైల్ లో స్టేటస్ పెట్టుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి జయశ్రీ , ఆర్ జె డి ఝాన్సీ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా.... సీఎం సహాయనిధి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట ప్రతినిధి, మే 29,తరంగాలు:** నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.శుక్రవారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్ 2వ వార్డుకి చెందిన వడ్లకొండ సాయి చరణ్ లివర్ సమస్య తో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి 45 లక్షల ఖర్చు చేసిన కూడ మరణించగా ఆ సమాచారం తెలియగానే ఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో మొదటి సారిగా గొప్ప ఆలోచనతో ఏకంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 6 లక్షల రూపాయలు మంజూరు చేశారు.శుక్రవారం 6 లక్షల చెక్కును లబ్ధిదారునికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని అన్నారు. పార్టీలకు అతీతంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే నాగరాజు కు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, కిషోర్, టౌన్ మాజీ కౌన్సిలర్లు సమ్మెట్ట సుధీర్, మంచాల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో

# వాహనాల వేలంపాట



**కల్వకుర్తి.మే 30 తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి పట్టణంలో ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహన వేలం22 వాహనాల వేలం ద్వారా 3.60.495 వేల ఆదాయం కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలోఎక్సైజ్ సీఐ.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమంగా నాటు సారాయి. నల్ల బెల్లం. రవాణా సమయంలో పట్టుబడిన నాలుగు ఫోర్ వీలర్స్.22 టూ వీలర్స్. ఒకటి త్రీ వీలర్స్. వాహనాలు మొత్తం 27 వేలం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ అసిస్టెంట్ సూపరిండెంట్ సుధాకర్ గౌడ్. ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ ఒక ఆటో ట్రాలీ మరియు 21 ద్విచక్ర వాహనాలను వేలం ద్వారా పాల్గొన్న అభ్యర్థులు సొంతం చేసుకున్నారు.మొత్తం 22 వాహనాలను ప్రభుత్వం ఎం.వి.ఐ. 2.30.500 నిర్వహించగా వేలం ద్వారా వాహనాల ధర మరియు సేల్స్ టాక్స్ ద్వారా 3.60.495 తెలంగాణ ఖజానాకు జమ సమకురింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ సుధాకర్ గౌడ్ పాల్గొడం జరిగింది. మరియు కార్యక్రమంలో ఎస్సై వివేక్. సిబ్బంది సిరాజ్. రఘు. మాధవి నరియా.భీమమ్మ. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్యే డా.మురళీ నాయక్



**మహబూబాబాద్, మే. 30, (తరంగాలు):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు సుందరయ్య నగర్ నందు రాష్ట్ర ఎస్టి సెల్ నాయకులు గుగులోతు వెంకట్ నాయక్ బంధువు కుమారుడు గుగులోతు సంతోష్ వివాహం వెన్నల తో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా.మురళీ నాయక్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి,వారితో సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి,మాజీ వార్డ్ కౌన్సిలర్ పోతరాజు రాజు,మహిళా జనరల్ సెక్రటరీ విజయలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు సంపంగి రాంచంద్రు,దేవుడు,శంకర్ యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ను పరిశీలించిన

### ఎంపీ పోరిక బలరాం నాయక్



**మహబూబాబాద్, మే. 30, (తరంగాలు):** మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ శుక్రవారం పరిశీలించారు.రైల్వే స్టేషన్ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను అడిగి తెలుసుకొని, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించడం జరిగింది.అనంతరం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పలు సమస్యలపై రైల్వే జీఎం తో ఫోన్ లో మాట్లాడారు.వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు గూగులోత్ వంశీ నాయక్,మాలోత్ అరుణ్ నాయక్,విక్రమ్,హుసేన్,ముజ్జు తదితరులు ఉన్నారు.

## నాణ్యత కలిగిన ఆహారాన్ని మాత్రమే

# సరఫరా చేయాలి

### కల్వకుర్తి కమిషనర్ మెహమూద్ షేక్



**కల్వకుర్తి.మే 30 తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోగౌరవ కమీషనర్ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి లో హెూటల్స్ రెస్టారెంట్లు మరియు బేకరీ లపై జరిపిన దాడులలో క్లీన్ మరియు హైజీన్ మైంటైన్ చేయని హెూటల్స్ అలాగే లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న హెూటల్ ల యాజమాన్యం కి జరిమానా నోటీసులు జారీ చేయడం జరిగింది దాదాపు 8 హెూటల్స్ మరియు బేకరీ లకు నుంచి రూ. 80,000/- జరిమానా విధించి వసూలు చేయడం జరిగింది మరియు మరలా పట్టుబడితే మునిసిపల్ యాక్ట్ 2019 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని కమీషనర్ హెూటల్స్ యాజమాన్యం కి మరియు మున్సిపాలిటీ పరిధి లో ఉన్న మిగతా హెూటల్స్ కూడా నాణ్యమైన మరియు నాణ్యత కలిగిన ఆహారాన్ని మాత్రమే సరఫరా చేయాలి అని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ మెహమూద్ షేక్ మరియు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివ రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రయ్య. కల్వకుర్తి మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.